

manisakshitelugudaily@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 16 , గురువారం . 01 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/ , సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్



రైతులకు ఏఐ అండ.. 'భారత్ విస్తార్' యాప్

వ్యవసాయ రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి.

వ్యవసాయ రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. రైతులు సైతం స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తుండడంతో వ్యవసాయంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ)ను వ్యవసాయ రంగంలోనూ వినియోగిస్తున్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'భారత్ విస్తార్' యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా కేవలం సలహాలు, సూచనలు మాత్రమే కాకుండా విత్తనాలు, సాగు పద్ధతులు, చీడపీడల నివారణ, యాజమాన్య పద్ధతులు, పంటలకు మద్దతు ధర ఎక్కడ లభిస్తుంది, మార్కెట్ సౌకర్యాలు తదితర అంశాల గురించి తెలుసుకునే వీలుంది.రంగారెడ్డి: జిల్లాలో మొత్తం 27మండలాల్లో రైతులు పలు రకాల పంటలను సాగుచేస్తారు. జిల్లాలో ఈ వానాకాలంలో ఐదు లక్షల ఎకరాల్లో పలు రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా ఇప్పటివరకు 3.61లక్షల ఎకరాల్లోనే పంటలు సాగవుతున్నాయి. వీటిలో 1.37లక్షల ఎకరాల్లో వరి, 1.61 ఎకరాల్లో పత్తి, కూరగాయలు, ఉద్యానవన, తదితర పంటలను సాగు చేశారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు యాప్‌ల ద్వారా వాతావరణ పరిస్థితులు, పంటల సాగు, మార్కెటింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. పంపుసెట్లు, నిఘా నేత్రాల నిర్వహణ, ఎరువులు, విత్తనాల కొనుగోలు, ఇతర అవసరాలకు రైతులు సెల్‌ఫోన్‌ను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం విస్తార్ యాప్‌తో రైతన్నలు సెల్‌ఫోన్‌ను మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దుకునే అవకాశం కలిగింది. ప్రాంతీయ భాషలో యాప్ సేవలు లభ్యమవుతుండటం వారికి మరింత అనుకూలంగా మారింది.

యాప్ సేవలు ఇలా..

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ... మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!



జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు

సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ

నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య

గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎం

వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ



రాజస్థాన్‌కు 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం

తెలంగాణ వనరులతో ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇవ్వడమేంటని ప్రశ్న

రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.

మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు.

తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో

ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు



పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు: కేటీఆర్




తెలుగు గడ్డపై పుట్టిన పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు విస్తరించకూడదన్న కేటీఆర్

నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే షారుఖ్ అవుతానా? అని ప్రశ్న

తదుపరి సీఎం కేసీఆర్ అని ధీమా

పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను

శంషాబాద్‌లో విమానానికి తప్పిన పెను ప్రమాదం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వెనక్కి



విజయవాడ వెళ్తున్న విమానంలో సాంకేతిక లోపం

టేకాఫ్ అయిన వెంటనే గుర్తించిన పైలట్

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్

సురక్షితంగా బయటపడ్డ 45 మంది ప్రయాణికులు

ప్రత్యామ్నాయ విమానంలో తరలింపునకు ఏర్పాట్లు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు: కేటీఆర్

పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. “నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?” అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు.తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య తేడాలు సృష్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే ఈ రెండు జాతీయ పార్టీల విధానమని విమర్శించారు.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

శంషాబాద్‌లో విమానానికి తప్పిన పెను ప్రమాదం... టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వెనక్కి

విజయవాడ వెళ్తున్న విమానంలో సాంకేతిక లోపం టేకాఫ్ అయిన వెంటనే గుర్తించిన పైలట్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్
సురక్షితంగా బయటపడ్డ 45 మంది ప్రయాణికులు ప్రత్యామ్నాయ విమానంలో తరలింపునకు ఏర్పాట్లు
శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. విజయవాడకు బయలుదేరిన ఓ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో, టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ దానిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఈ హఠాత్పరిణామంతో విమానంలోని ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే.. 591 ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 45 మంది ప్రయాణికులతో శంషాబాద్ నుంచి విజయవాడకు బయలుదేరింది. విమానం గగనతలానికి ఎగిరిన కొద్దిసేపటికే సాంకేతిక సమస్య తలెత్తినట్లు పైలట్ గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఆయన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు సమాచారం అందించారు. వారి అనుమతితో విమానాన్ని తిరిగి శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు.విమానం క్షేమంగా ల్యాండ్ అవ్వడంతో అటు ప్రయాణికులు, ఇటు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని, ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని విమానాశ్రయ వర్గాలు ధ్రువీకరించాయి. అనంతరం సాంకేతిక బృందం విమానాన్ని తనిఖీ చేసి మరమ్మతులు ప్రారంభించింది. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానంలో విజయవాడకు పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ యాజమాన్యం వెల్లడించి

కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ... మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!

జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలని పిలుపు సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య గ్యారెంటీ పథకాలు ఉచితాలు కావన్న డిప్యూటీ సీఎం వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

ఆసియా క్రీడల్లో స్వర్ణం.. చికిత, సాహిల్‌కు సీఎం రేవంత్ అభినందనలు

ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది.హైదరాబాద్, సెప్టెంబర్ 30: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన చికిత, సాహిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి చికిత స్వర్ణ పతకాన్ని సాధించింది. మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో చికిత-సాహిల్ జోడీకి గోల్డ్ వరించింది. దీంతో ఒకేరోజు రెండు స్వర్ణాలు సాధించిన చికిత.. 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో సర్ణం సాధించిన పెద్దపల్లికి చెందిన చికిత ప్రతిభపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. చికిత విజయం తెలంగాణ క్రీడా చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు. చికిత పట్టుదల క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాగా.. ఆసియా క్రీడలు 2026లో కాంపౌండ్ ఆర్చరీలో మిక్స్‌డ్ టీమ్ విభాగంలో చికిత, సాహిద్ జోడి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. ఈరోజు(బుధవారం) జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన పార్క్ జంగ్యూన్, చోయ్ యోంగ్‌హీ జోడీని షూట్‌ఆఫ్‌లో ఓడించి చికిత, సాహిల్ జోడి స్వర్ణం సాధించింది. ఫైనల్‌లో 157-157తో సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు షూట్‌ఆఫ్ నిర్వహించారు. ఈ సమయంలో చికిత, సాహిల్ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా బుల్స్‌ఐని కొట్టడంతో భారత్ ఖాతాలోకి మరో పసిడి వచ్చి చేరింది.

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ

రాజస్థాన్‌కు 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం.తెలంగాణ వనరులతో ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇవ్వడమేంటని ప్రశ్న
రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు.

తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇవ్వడానికి సిద్ధపడటం దారుణమని హరీశ్ రావు అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు కనీసం 7-8 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని తన లేఖలో స్పష్టం చేశారు.

రైతులకు ఏఐ అండ.. ‘భారత్ విస్తార్’ యాప్

వ్యవసాయ రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. వ్యవసాయ రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. రైతులు సైతం స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తుండడంతో వ్యవసాయంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ)ను వ్యవసాయ రంగంలోనూ వినియోగిస్తున్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ‘భారత్ విస్తార్’ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్ ద్వారా కేవలం సలహాలు, సూచనలు మాత్రమే కాకుండా విత్తనాలు, సాగు పద్ధతులు, చీడపీడల నివారణ, యాజమాన్య పద్ధతులు, పంటలకు మద్దతు ధర ఎక్కడ లభిస్తుంది, మార్కెట్ సౌకర్యాలు తదితర అంశాల గురించి తెలుసుకునే వీలుంది.రంగారెడ్డి: జిల్లాలో మొత్తం 27మండలాల్లో రైతులు పలు రకాల పంటలను సాగుచేస్తారు. జిల్లాలో ఈ వానాకాలంలో ఐదు లక్షల ఎకరాల్లో పలు రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా ఇప్పటివరకు 3.61లక్షల ఎకరాల్లోనే పంటలు సాగవుతున్నాయి. వీటిలో 1.37లక్షల ఎకరాల్లో వరి, 1.61 ఎకరాల్లో పత్తి, కూరగాయలు, ఉద్యానవన, తదితర పంటలను సాగు చేశారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు యాప్‌ల ద్వారా వాతావరణ పరిస్థితులు, పంటల సాగు, మార్కెటింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. పంపుసెట్లు, నిఘా నేత్రాల నిర్వహణ, ఎరువులు, విత్తనాల కొనుగోలు, ఇతర అవసరాలకు రైతులు సెల్‌ఫోన్‌ను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం విస్తార్ యాప్‌తో రైతన్నలు సెల్‌ఫోన్‌ను మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దుకునే అవకాశం కలిగింది. ప్రాంతీయ భాషలో యాప్ సేవలు లభ్యమవుతుండటం వారికి మరింత అనుకూలంగా మారింది.

యాప్ సేవలు ఇలా..

రైతన్న తన పంట పొలంలో నిలబడి పంటకు ఆశించిన చీడపీడ, తెగులుకు సంబంధించిన ఫొటో తీసి పంపిన వెంటనే ఆ రోగమేమిటి, ఏ మందు వాడాలి, ఎంత మోతాదులో వాడాలి? తదితర వివరాలు క్షణాల్లో అందిస్తుంది. రైతు తాను సాగు చేయాలనుకున్న పంట వివరాలు అందిస్తే మేలైన వితనాలు ఎక్కడ లభిస్తాయి, ఎంత విత్తనం అవసరం అనే వివరాలు అందిస్తుంది. ఏ పంట అయినా చేతికందిన తర్వాత మార్కెట్లో అమ్మితే లాభాలు వస్తాయో తెలుపుతుంది.

ఓఓఓ.యిజూస్ట్రవే కాలంలో ఏ పంట సాగు చేయాలో వాతావరణ పరిస్థితులను అంచనావేసి చెబుతుంది. ఈదురుగాలులు, భారీ వర్షాలు, వడగండ్లు తదితర వాతావరణ సూచనలందించి పంటనష్టం కాకుండా కాపాడుతుంది. సారవంతమైన నేలలు ఉన్న జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు ఇతర వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ యాప్‌ను వినియోగిస్తే అధిక ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

ఇప్పటికే అందుబాటులో యాప్‌లు

సాగులో రైతులకు అవసరమయ్యే సలహాలు, సూచనలతోపాటు వ్యవసాయ సమాచారం పక్కాగా నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక యాప్‌లు వినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు యాప్‌లతో స్మార్ట్‌గా వ్యవసాయం చేసుకునే వీలు కల్పిస్తున్నాయి. పంటలు సాగుపై ఏఐ, ఇంటర్నెట్, ఆప్ థింగ్స్, డ్రోన్ రోబోటిక్స్‌పై ఇప్పటికే రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారు. ఎరువుల నియంత్రణతో పాటు అవసరం మేరకు ఎరువులు అందేలా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఏ?ఫ్ఏ?స(ఫ్రేం వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్)పేరుతో యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వాతావరణం, వర్ష సూచన తేమ, ఎండ, తుఫాన్ తదితర సమాచారం తెలుసుకునేందుకు వీలుగా మౌసం, మేఘదూత్ యాప్‌లు పని చేస్తున్నాయి. జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ ద్వారా నేషనల్ పెస్ట్ సర్వేలైన్స్ సిస్టం పేరిట మొబైల్‌యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు సాగు సలహాలు అందేలా కేవీకే శాస్త్రవేత్తలు అన్నపూర్ణ కృషి ప్రసార్ యోజన కింద పేర్లు నమోదు చేసుకున్న రైతుల సెల్‌ఫోన్లకు సమాచారం చేరవేస్తున్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రైతులకు వాయిస్ మేసేజ్‌లు చేరవేస్తారు. సేంద్రియ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టీజీ ఆర్గానిక్స్ పేరిట యాప్ ప్రవేశపెట్టింది. కిసాన్ సంచార్, గ్రామ ఫోన్ అనే యాప్‌ల ద్వారా పంటల సంరక్షణ, దిగుబడికి సంబంధించిన సలహాలు సూచనలు పొందవచ్చు.

ప్రేమను నిరాకరించిందని.. శంషాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై సహోద్యోగి దాడి

విమానాశ్రయం నుంచి కారులో కిడ్నాప్ చేసిన సహోద్యోగి
మార్గమధ్యలో చితకబాది కిందకు తోసేసిన వైనం
గతంలోనే వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు

హైదరాబాద్‌లో ఘోరం జరిగింది. ప్రేమను నిరాకరించిందన్న నెపంతో ఓ యువకుడు, తన సహోద్యోగి అయిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై దాడికి తెగబడ్డాడు. శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది.

ఝార్ఖండ్‌కు చెందిన 25 ఏళ్ల యువతి మాదాపూర్‌లో నివసిస్తూ, నగరంలోని ఓ ప్రముఖ ఐటీ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తోంది. అదే సంస్థలో పనిచేసే ఆకాశ్ అనే యువకుడు గత ఏడాది కాలంగా ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. నిందితుడి వేధింపులు భరించలేక బాధితురాలు గతంలోనే మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, అప్పట్లో అతను వెనక్కి తగ్గాడు.

ఈ నేపథ్యంలో, ఢిల్లీలోని బంధువుల ఇంటి నుంచి విమానంలో తిరిగి వస్తున్న ఆమెను శంషాబాద్ విమానాశ్రయం వద్ద ఆకాశ్ అడ్డగించాడు. ఆమెను బెదిరించి బలవంతంగా కారులో ఎక్కించుకుని హైదరాబాద్ వైపు తీసుకువెళ్లాడు. మార్గమధ్యంలో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆగ్రహించిన ఆకాశ్, యువతిపై పిడిగుద్దులతో విచక్షణారహితంగా దాడి చేశాడు. అనంతరం ఆమెను కారులో నుంచి కిందకు నెట్టేసి అక్కడి నుంచి పరారయ్యాడు.

తీవ్రంగా గాయపడిన బాధితురాలిని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీపం ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన శంషాబాద్ పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడు ఆకాశ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

బుగ్గారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక.

అధ్యక్షులుగా దూడ జీవన్, ప్రధాన కార్యదర్శి గా జైశెట్టి రాకేష్....

జగిత్యాల బుగ్గారం (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐజెజీఖీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు ఎన్నాం కిషన్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారుఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసి, పాత్రికేయుల సమస్యలు, హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఐక్యంగా పనిచేయాలని నిర్ణయించారు.కార్యవర్గంలో వర్కింగ్ ప్రేజిడెంట్ గా చిర్ర సత్యం, అధ్యక్షులుగా దూడ జీవన్, ఉపాధ్యక్షులుగా వెల్గటూర్ ప్రేమ్ కుమార్ దొంతమల్ల సురేష్, ప్రధాన కార్యదర్శిగా జైశెట్టి రాకేష్, కార్యదర్శులుగా మేడిపల్లి గంగాధర్. నక్క శంకర్. సంయుక్త కార్యదర్శిగా బొమ్మెన శ్రీహరి ,ప్రచార కార్యదర్శిగా బత్తిని తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా జానకిరామ్,తోవిటి వెంకట స్వామి,అవ్వ సాయి కృష్ణ ,నక్క సునీల్ ,కళ్లెం నగేష్ లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుగ్గారం మండలంలోని పాత్రికేయులందరి ఐక్యతకు కృషి చేస్తామని, పాత్రికేయుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



రేచపల్లిలో పెన్షన్ దరఖాస్తులపై అధికారుల క్షేత్రస్థాయి విచారణ

అర్హులు, అనర్హుల గుర్తింపునకు పరిశీలన....

జగిత్యాల/సారంగాపూర్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ప్రయోజనం అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా రేచపల్లి గ్రామంలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హత, అనర్హతలను పరిశీలించే ప్రక్రియను ప్రారంభించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల ఎంపీవో సలీం గ్రామంలో పర్యటించి దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నారా? లేదా? అనే అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సంబంధిత వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా పెన్షన్ పథకం ప్రయోజనాలు నిజమైన అర్హులకు చేరేలా పారదర్శకంగా పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అర్హత ప్రమాణాలను ఉల్లంఘించిన దరఖాస్తులు గుర్తించిన పక్షంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.విచారణలో రేచపల్లి గ్రామ సర్పంచ్ బాస మహేష్, కారోబార్ భోదనపు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంజలి....

జగిత్యాల/గొల్లపెల్లి: (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సింగు అంజలిని భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగమైన మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దురిశెట్టి మమత నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సింగు అంజలి మాట్లాడుతూ పది సంవత్సరాలుగా పార్టీకి చేసిన సేవను గుర్తించి బాధ్యతలు కట్టబెట్టారని ఈ బాధ్యతను శక్తి వంచన లేకుండా జిల్లాలోని మహిళలందరిని బిజెపి పార్టీ వైపు ఆకర్షితులు అయ్యేట్టుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన బిజేపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు. ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ కి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య,దామెర రామ్ సుధాకర్ రావుకి చంద్రశేఖర్ కి మర్రిపెల్లి సత్యమ్.కస్తూరి సత్యం మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్ సీనియర్ నాయకులు కట్ట మహేష్. కృతజ్ఞతలు తెలియజేశారు.



బిజెపి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో పండ్ల పంపిణీ....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

బిజెపి పట్టణ కార్యదర్శి గడ్డల లక్ష్మి ఆధ్వర్యంలో 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ మిలన్ సేవా" కార్యక్రమంలో భాగంగా బుధవారం 12వ వార్డు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్లను సన్మానించి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు గడ్డల లక్ష్మి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అంగన్వాడీ కేంద్రాల్లో మాత శిశు సంక్షేమం కోసం కృషి చేస్తున్న అంగన్వాడి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని తెలిపారు. మహిళ శిశు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో లబ్ధిదారులైన గర్భవతులు, బాలింతలు, పిల్లల కోసం పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. అంగన్వాడి సేవలను బలోపేతం చేయడం తో పాటు పారదర్శక సేవలను అందించడం కోసం అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ల ను అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశా కార్యకర్త ను ఘనంగా సన్మానించి చిన్నారులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశ వర్కర్ అంజలి, అమల గంగు తదితరులు పాల్గొన్నారు.





జర్నలిస్టుల సమస్యలపై అక్టోబర్ 2 న చలో జగిత్యాల...

- వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపుమేరకు అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున దేశవ్యాప్త నిరసన లో భాగంగా చలో జగిత్యాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించినఐజేయు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రజాప్రతినిధులు మారినా జర్నలిస్టుల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల చిరకాల సమస్యలు అయిన ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల కోసం నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,
మీడియా సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని,రద్దు చేయబడిన చట్టాల స్థానంలో చట్టబద్దంగా హక్కులు పునరుద్ధరించాలని,
నూతన వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్లతో అక్టోబర్ 2న అన్ని జిల్లా కేంద్రాలలో



గాంధీ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టడంతో పాటు రాష్ట్ర గవర్నర్ కు, రాష్ట్రపతికి జిల్లా కలెక్టర్ల ద్వారా వినతి పత్రాలను సమర్పిస్తామని తెలిపారు. అక్టోబర్ 2 న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని అన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, రాష్ట్ర సోషల్, డిజిటల్ మీడియా సభ్యులు టీవీ సూర్యం, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్, సాజిద్, మనోజ్, శంకర్ గౌడ్, జమీర్, రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్'.. నాలుగు బిల్లుల ఆమోదం విద్యార్థుల అద్భుత ప్రదర్శనను ప్రశంసించిన. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ బి. రాజ గౌడ్. డీఈఓ కె.రాము...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 01:

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం మాక్ పార్లమెంట్' నమూనా కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువల పట్ల, చట్టసభల పనితీరు పట్ల చిన్న వయసు నుంచే అవగాహన కల్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ విద్యాసంబంధిత కార్యక్రమంలో జిల్లాలోని 16 పి.యం. సార్ పాఠశాలలకు చెందిన 32 మంది విద్యార్థులు ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికార, ప్రతిపక్ష నాయకులుగా, మంత్రులుగా, స్పీకర్‌గా తమ పాత్రల్లో ఒదిగిపోయి సభను ఎంతో హుందాగా, వాస్తవిక పార్లమెంట్‌ను తలపించేలా నడిపించారు.ఈ మాక్ పార్లమెంట్‌లో భాగంగా విద్యార్థులు ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన అంశాలపై సభలో లోతైన చర్చలు జరిపారు:ఎల్ నినో, వాతావరణ మార్పు భారతదేశంపై దాని ప్రభావం. కృత్రిమ మేధస్సు (ూ×) సమాజంపై దాని ప్రభావం. ధరల పెరుగుదల సామాన్య ప్రజలపై దాని ప్రభావం. ఎన్నికల సంస్కరణలు స్వేచ్ఛాయుత, నిష్పాక్షికమైన ఎన్నికలు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పాత్రను వివరిస్తూ ఈ కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, సభలో విద్యార్థులు నాలుగు రకాల బిల్లులను విజయవంతంగా ఆమోదించారు. అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ మాట్లాడుతూ సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు మాకు పార్లమెంట్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడానికి ఉపయోగపడతాయన్నారు.జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లాడుతూ విద్యార్థులను ప్రత్యేకంగాప్రశంసించారువిద్యార్థులు ఎంచుకున్న జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చాలా అద్భుతంగా,తార్కికంగా మాట్లాడారు.పార్లమెంటరీ విధానాలు, సమకాలీన సమస్యలపై వారికి ఉన్న





అవగాహన, వాగ్దాటి ఎంతో అభినందనీయం" అని డీఈఓ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆలోచనా దృక్పథాన్ని సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.?పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్స్ మహేష్, నీరజ జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులు జోగరవి, ప్రధాన కార్యదర్శి దాసరి రామస్వామి, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ బోనగిరి దేవయ్య, కొమురయ్య, మహేష్, మహిపాల్, అజీమ్, జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ స్కూళ్ల నుంచి వచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.
?అనంతరం, ఇంతటి అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు వారిని చక్కగా తీర్చిదిద్దిన గైడ్ టీచర్లకు అధికారులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలను మరింత విరివిగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

బదిలీపై వెళ్లిన ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రాజ్‌కుమార్‌కు సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

జగిత్యాల జిల్లాలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా సమన్వయంతో పనిచేయడంలో రాజ్‌కుమార్ అందించిన సేవలను అభినందించారు. జిల్లాలో విధులు నిర్వహించిన కాలంలో శాఖాపరమైన కార్యక్రమాల అమలులో ఆయన అందించిన సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాజ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఆయనకు భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, కొత్త బాధ్యతల్లో కూడా మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్). రాజా గౌడ్ తో పాటు పలువురు జిల్లా అధికారులు, ఎస్సీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు





పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాలల జిల్లా స్థాయి క్విజ్ కార్యక్రమం...

జగిత్యాల(మణి సాక్షి) కలెక్టరేట్ న్యూస్ అక్టోబర్ 01:

జగిత్యాల జిల్లా స్థాయి పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలల సంయుక్త క్విజ్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డి సి ఈ బి లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రాథమిక స్థాయి తెలుగు ఆంగ్లము గణితము పరిసరాల విజ్ఞానము పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలను క్విజ్ రూపంలో నిర్వహించి విజేతలను ప్రకటించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రథమ స్థానంలో పిఎంశ్రీ ఎంపీపీఎస్ పోతారం,.రెండవ స్థానంలో పీఎం ఎంపీపీఎస్ బీర్పూర్ పాఠశాలలునిలిచాయి.విద్యార్థుల ప్రతభను వెలికితీయడానికి ఇలాంటి క్విజ్ లు ఎంతో దోహదపడతాయని, తరగతిగది చదువుకు మించి వారి ఆలోచన పరిధి జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందని, పిల్లలు వేగంగా ఆలోచించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం అలవాటు చేసుకుంటారని, పిల్లల్లో లాజికల్ థింకింగ్ సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు పెరుగుతాయని ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె రాము ఉద్ఘటించారు . అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన ప్రసాద్,రాపర్తి శ్రీధర్, మహేష్, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సంజీవ్, వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు...



ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ

- సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఆసుపత్రి సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్....

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:





ఇటీవల కురిసిన వర్షాల కారణంగా జిల్లాలో సీజనల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అత్యవసర వైద్య సేవల సన్నద్ధతను సమీక్షించారు. ఆసుపత్రిలోని డయాలసిస్, ఎమర్జెన్సీ రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్యం, మౌలిక వసతులు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పార్కింగ్ సమస్యలు, రూఫ్ లీకేజీలు, ధోబీ రూమ్, కిచెన్ తదితర సమస్యలను వైద్యులు, అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాబోయే నెల రోజుల్లోగా పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

పార్కింగ్ సమస్య పరిష్కారానికి ఎస్పీ, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి పూర్తిస్థాయిలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఆరోగ్యశ్రీ నమోదు సంఖ్యను పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవల ద్వారా ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూరడంతో పాటు వైద్యులకు అందే ఇన్సెంటివ్‌లకు కూడా ఇది తోడ్పడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఆసుపత్రి పరిసరాలు, వార్డులు, టెర్రస్ ప్రాంతాల్లో పరిశుభ్రతను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. టెర్రస్‌పై పేరుకుపోయిన వ్యర్థాలను రెండు వారాల్లోగా పూర్తిగా తొలగించి, మెరుగైన శానిటేషన్ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

అనంతరం నిర్మాణంలో ఉన్నా మెడికల్ కాలేజ్ పనులను పరిశీలించారు. దాదాపు పనులు పూర్తి కాగా మిగతా పనులు పూర్తి చేసి నెల రోజుల్లో వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. వైద్య విద్యార్థులకు కావలసిన వసతులు కల్పించాలని, లైబ్రరీ, స్టడీ రూమ్, కిచెన్ రూమ్ లను పరిశీలించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య వివరాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖుతుబోద్దీన్ పాషాలి

టిపిసిసి కల్వకుంట్ల సుజిత్ రావు నేతృత్వంలో పాషా కు కీలక బాధ్యతలు...

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 01:

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన మైనారిటీ నాయకుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. టిపిసిసి డెలిగేట్ మెంబర్ సుజిత్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకోగా పాషా కు నియామక ఉత్తర్వులు అందజేశారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే పాషా జిల్లా స్థాయి పదవిని కైవసం చేసుకోవడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు స్థాయి నుంచి తనను గమనించి జిల్లా స్థాయిలో ఈ గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కష్టపడతానని, కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో తార స్థాయికి చేరవేర్చడమే తన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ శ్రేణుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని పాషా స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మండల ఫిషర్మన్ అధ్యక్షుడు రోడ్డ రాజు,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్లూరి సాగర్, పాత దాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేష్,కల్లెడ గంగాధర్,ఏలేటి వినోద్ రెడ్డి,బైండ్ల శ్రీకాంత్,గూడ సోల్లు ముత్యం రెడ్డి,గోపిడి నరేష్,కళ్ళెం శ్రీను,ఎట్టం మల్లేష్,సమీర్ సర్కార్, తదితరులు పాల్గొన్నారు



పూర్తి నిషేధం లేదు.. దీపావళి బాణసంచాపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- 24 గంటల పాటు కాల్చేందుకూ అనుమతించలేని స్పష్టీకరణ
- నిర్దిష్ట సమయాలపై నిబంధనలు వచ్చే అవకాశం
- గ్రీన్ క్రాకర్స్‌కు షరతులతో అనుమతికి సూచన
- బేరియం క్రాకర్స్‌పై సీపీసీబీ నివేదిక పెండింగ్
- తదుపరి విచారణ అక్టోబర్ 15న

దీపావళి వేళ బాణసంచా కాల్చడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బాణసంచాపై పూర్తిగా నిషేధం విధించేందుకు అంగీకరించబోమని స్పష్టం చేసింది. అదే సమయంలో రోజంతా ఎలాంటి పరిమితులు లేకుండా కాల్చేందుకు కూడా అనుమతించలేమని తేల్చి చెప్పింది.

జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి.వరాలేతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ అంశంపై విచారణ చేపట్టింది. దీపావళితో ముడిపడిన మతపరమైన భావాలను గౌరవిస్తూనే.. వాయు కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారికి ఎదురయ్యే ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది.సమయాన్ని నిర్దేశించే అవకాశబాణసంచా వినియోగానికి నిర్దిష్ట సమయాన్ని నిర్ణయించే దిశగా సుప్రీంకోర్టు మొగ్గు చూపింది. ఏ రకమైన బాణసంచాను ఉపయోగించాలన్న దానిపైనా నిబంధనలు విధించే అవకాశం ఉందని తెలిపింది.తదుపరి తరం జాయింట్ గ్రీన్ క్రాకర్స్‌లో నిర్దిష్ట రకాల బాణసంచాకు అనుమతి ఇవ్వడంపై కోర్టు సానుకూలంగా ఉన్నట్లు తెలిపింది. అయితే వాటి తయారీ విధానం, శబ్ద స్థాయి, షెల్స్ సంఖ్య, పరిమాణం, వరుసగా బాణసంచా కాల్చే మధ్య వ్యవధి వంటి అంశాలపై నిబంధనలు విధించనుంది.బేరియం బాణసంచాపై ఇంకా పరీక్షలుబేరియం ఆధారిత బాణసంచా వల్ల పర్యావరణంపై పడే ప్రభావంపై కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నివేదికను సమర్పించేందుకు కేంద్రం మరింత సమయం కోరింది.బేరియం ఆధారిత బాణసంచాపై బహిరంగ ప్రదేశంలో పరీక్షలు ఇంకా జరగలేదని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి కోర్టుకు తెలిపారు. అక్టోబర్ 15 వరకు సమయం ఇవ్వాలని కోరారు.దీంతో కేంద్రం, నిపుణుల సంస్థలు తమ అంచనాలను పూర్తి చేసేందుకు సుప్రీంకోర్టు సమయం ఇచ్చింది. ఈ అంశంపై తదుపరి విచారణ అక్టోబర్ 15న జరగనుంది.ఢిల్లీ-ఎన్‌సీఆర్ అంశంపై ఇప్పుడే ఆదేశాలు లేవుబాణసంచాపై పెండింగ్‌లో ఉన్న కొన్ని అంశాలు ఢిల్లీ-ఎన్‌సీఆర్‌కు సంబంధించిన ఎం.సి. మెహతా కేసులో విచారణలో ఉన్న అంశాలతో ముడిపడి ఉన్నాయని సుప్రీంకోర్టు గుర్తించింది.ఈ అంశాలను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ప్రస్తావించేందుకు పార్టీలకు అనుమతి ఇచ్చింది. అవసరమైతే రెండు కేసుల్లోని ఉమ్మడి అంశాలను కలిపి విచారించే అవకాశం ఉంటుంది.అయితే ఢిల్లీ-ఎన్‌సీఆర్ అంశంపై ప్రస్తుతం ఎలాంటి ఆదేశాలు ఇవ్వబోమని జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం కోరుతూ దాఖలైన ఇతర పిటిషన్లను మాత్రం విచారించనుంది.గతేడాది ఏం జరిగింది?2025 అక్టోబర్‌లో దీపావళి సందర్భంగా ఢిల్లీ, పరిసర ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో చీజుజు=× ఆమోదించిన గ్రీన్ క్రాకర్స్ పరిమిత విక్రయాలు, వినియోగానికి సుప్రీంకోర్టు అనుమతించింది. ఇందుకు నిర్దిష్ట సమయాలను నిర్ణయించింది.అనుమతించిన బాణసంచానే విక్రయించేలా, వాటిపై నిర్దేశిత క్యూఆర్ కోడ్ ఉండేలా చూడాలని అమలు సంస్థలను ఆదేశించింది. బేరియం ఉన్న బాణసంచాతో పాటు చీజుజు=× ఆమోదించని గ్రీన్ క్రాకర్స్‌ను అనుమతించలేదు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బాణసంచా విక్రయాలు, కొనుగోళ్లపైనా నిషేధం విధించింది.దీపావళి సమయంలో గాలి, నీరు, నేల నాణ్యతను పర్యవేక్షించి నివేదికలను కోర్టుకు సమర్పించాలని సీపీసీబీ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లను ఆదేశించింది.

